# విజయవంతంగా ముగిసిన స్పాట్ కౌన్సిలింగ్



**భద్రాచలం, మే 16, ప్రజాజ్యోతి:** 2025-26 విద్యాసంవత్సరానికి భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల భద్రాచలంలో నిర్వహించిన స్పాట్ కౌన్సిలింగ్ శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఐటీడీఏ పీవో రాహుల్ హాజరై కౌన్సిలింగ్ శిబిరాన్ని పర్యవేక్షించారు. స్పాట్ కౌన్సిలింగ్ లో వివిధ కోర్సులకు బాలికలు దరఖాస్తులు చేసుకోగా కౌన్సిలింగ్, స్పాట్ అడ్మిషన్లు నిర్వహించి మెరిట్ ప్రకారం విద్యార్థినులు కోరుకున్న కళాశాలల్లో సీట్లు భర్తీ చేయడం జరిగిందని మొత్తం 737 సీట్లకు 737 వందశాతం భర్తీ చేయబడ్డాయని పీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సమన్వయ అధికారిణి అరుణకుమారి, ఆయా జిల్లాల గురుకులాల ప్రిన్సిపాల్స్ పద్మావతి, ఎన్.చైతన్య, నాగేంద్రమ్మ, రాణి, మాధవి, సంధ్యారాణి, మాధవీలత, పుల్లమ్మలతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 17 | మే | 2025 ◆ పేజీలు : 4


- ఆమ్యామ్యాల కోసం అంతకు తెగించారా..?
- లక్షల రూపాయలు వసూలు చేశారా...?
- మండలంలో కలకలం రేపిన ఐసిడిఎస్ వ్యవహారం

2 లో..



# ఆ శాఖలో అసలేం... జరుగుతోంది...?

ఏదైనా ఒక ప్రభుత్వ శాఖలో అవినీతి వ్యవహారం చేయాలంటే ఒకరో , ఇద్దరు ద్వారానో వెళితేనే అది బయటకు వచ్చి నానా రచ్చ అవుతున్న సందర్భంలో.. ఒక శాఖలో ఏకంగా వందల మంది దగ్గర లక్షల రూపాయలు వసూలు చేశారంటూ సంబంధిత శాఖలో విధులు నిర్వహిస్తున్న ఒక ఉద్యోగి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారంటే అసలు శాఖలో ఏం జరుగుతుంది అనే ప్రశ్న సహజంగా ఎదురవుతోంది...

◆ టేకులపల్లి, ప్రజాజ్యోతి



# పర్సనల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్లతో సమీక్ష నిర్వహించిన సింగరేణి సంస్థ ఛైర్మన్

**కొత్తగూడెం సింగరేణి, మే 16, ప్రజాజ్యోతి :** సింగరేణి సంస్థ పర్సనల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్లతో శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్ సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భముగా ఎన్. బలరామ్ మాట్లాడుతూ ఇంటర్నల్, ఎక్స్టర్నల్ నియామకాలు, విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులపై తీసుకునే క్రమశిక్షణా చర్యలు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు, కారుణ్య నియమకాలు, పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్, గ్రాట్యుటీ చెల్లింపులు, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, క్వార్టర్స్, ఉద్యోగుల పదోన్నతులు, పారిశ్రామిక సంబంధాలు వంటి అంశాలపై సమీక్షించారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించి ఎటువంటి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, కార్మిక సంక్షేమం విషయం లో ఎటువంటి నిర్లక్షం వహించకూడదు అని అన్నారు. ముఖ్యముగా విధులకు గైర్హాజరు అయ్యే ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో కలసి కౌన్సెల్లింగ్ నిర్వహించాలని తద్వారా ఉద్యోగి క్రమం తప్పకుండా విధులకు

మిగతా 2 లో...

# సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకం





- ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్
- టిడబ్ల్యూజేఎఫ్ 3వ జిల్లా మహాసభల పోస్టర్లను ఆవిష్కరణ

**భద్రాచలం టౌన్, మే 16, ప్రజాజ్యోతి :** సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకమని భద్రాచలం ఏఎస్పి విక్రమ్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం భద్రాచలం ఏఎస్పి

మిగతా 2 లో...

# ప్రాణం తీసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

## విద్యుద్ఘాతంతో యువకుడు మృతి




**భద్రాచలం, మే 16, ప్రజాజ్యోతి :** విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఓ యువకుడి ప్రాణం తీసింది. ఈ ఘటన భద్రాచలం పట్టణంలోని సామ్రాట్ లాడ్జి వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ములుగు జిల్లా వాజేడు మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన సోమిడి వంశీ(23) పట్టణంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో కాంపౌండర్ గా పని చేస్తున్నాడు. సామ్రాట్ లాడ్జిలోని ఓ గదిలో నివాసముంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం బ్రష్ చేసుకుంటూ ఫోన్ మాట్లాడుతున్న సమయంలో అక్కడే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నుంచి విద్యుత్ తీగల ద్వారా విద్యుత్ ప్రసరణ జరగడంతో షాక్ కు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఐదు నిముషాల

మిగతా 2 లో...

## ప్రాణం తీసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

(మొదటి పేజీ తరువాయి...)

పాటు వంశీ విద్యుత్తీగలకు అతుక్కుపోయాడు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాలో సైతం రికార్డు అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు, బంధువులు అక్కడకు చేరుకుని వంశీ మృతికి విద్యుత్ శాఖ అధికారులు, లాడ్జి నిర్వాహకులే కారణమంటూ మృతదేహంతో ఆందోళనకు దిగారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద ఘటనను అడిగి తెలుసుకున్నారు. ఫుట్ పాత్ ను ఆక్రమించి గృహనివాస సముదాయాలకు ఆనుకుని ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు ఎలా అనుమతి ఇస్తారంటూ మండిపడ్డారు. కుటుంబసభ్యులకు మద్దతుగా స్థానికంగా ప్రజాసంఘాలు సైతం మద్దతు పలికి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై పోలీసులు ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు.

## సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి...)

కార్యాలయంలో ఆయన ప్రత్యేక ఛాంబర్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తృతీయ మహాసభల పోస్టర్లను యూనియన్ నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఏఎస్పీ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న సంఘ విద్రోహక చర్య లను పోలీసుల దృష్టికి తీసుకు వచ్చి శాంతియుత వాతావరణాన్ని కల్పిం చడంలో విలేకరుల పాత్ర కీలకంగా ఉందన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తుల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు, స్థానికంగా నెలకొన్న సమస్యలను జర్నలిస్టులు పోలీసుల, ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ కర్ర అనిల్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పూదోట సూరిబాబు, గుండెబోయిన వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ సంపత్ కుమార్ రెడ్డి, యూనియన్ నాయకులు సుధీర్, సాయి కౌశిక్, నవీన్, అనిల్, చైతన్య తదితరులు పాల్గొన్నారు..

## పర్సనల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్లతో సమీక్ష నిర్వహించిన సింగరేణి సంస్థ చైర్మన్

(మొదటి పేజీ తరువాయి...)

హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్మెంట్, సిఎస్ఆర్ విభాగాల పనితీరుపై కూడా సమీక్షించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (పా) & పి&పి కే.వెంకటేశ్వర్లు, జీఎం (సిపిపి) ఏ.మనోహర్, జీఎం (పర్సనల్) ఐఆర్, పీఎం కవిత నాయుడు, జీఎం (పర్సనల్) ఆర్ఎస్ బెర్నడెట్ నికోలస్, జీఎం (పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఈ ఈ సెల్ ఇంచార్జ్ ఏజిఎం మురళీధర్ రావు, హెచ్ఓడి (ఐఈ) బొజ్జ రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో రామయ్యకు స్వర్ణ కవచాలంకరణ



**భద్రాచలం కల్చరల్ , మే 16, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారికి శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారు చేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాల, నిత్యబలిహరణం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

# ఆ శాఖలో అసలేం జరుగుతోంది...?

**టేకులపల్లి, మే 16, ప్రజాజ్యోతి:** ఏదైనా ఒక ప్రభుత్వ శాఖలో అవినీతి వ్యవహారం చేయాలంటే ఒకరో ,ఇద్దరు ద్వారానో వెళితేనే అది బయటకు వచ్చి నానా రచ్చ అవుతున్న సందర్భంలో.. ఒక శాఖలో ఏకంగా వందల మంది దగ్గర లక్షల రూపాయలు వసూలు చేశారంటూ సంబంధిత శాఖలో విధులు నిర్వహిస్తున్న ఒక ఉద్యోగి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారంటే అసలు శాఖలో ఏం జరుగుతుంది అనే ప్రశ్న సహజంగా ఎదురవుతోంది...వివరాల్లోకి వెళితే మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి అవినీతి వ్యవహారం శృతిమించడంతో అదే శాఖలో టేకులపల్లి 2 అంగన్వాడి కేంద్రంలో టీచర్ గా విధులు నిర్వహిస్తున్న కె. భద్రమ్మ జిల్లా కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదులో పలు ఆశ్చర్యకరమైన విషయాలను వెల్లడించారు. 23-3-2025వ తేదీ కేంద్ర ప్రభుత్వం కోసం అభియాన్ 2.0 భాగంగా కార్యక్రమాలు నిర్వహించినందుకు రూ.6వేలు, సంబంధిత అంగన్వాడీ కేంద్రాన్ని, మెరుగ్గా తీర్చిదిద్దినందుకుగాను రూ.6వేలు మొత్తం రూ.12 వేలు సంబంధిత టీచర్ ఖాతాలో జమ చేశారు. అలా జమ అయిన సొమ్ము నుండి సిడిపివో కు ప్రతి అంగన్వాడీ కేంద్రం నుండి రూ.2వేలు ఇవ్వాలని లేని పక్షంలో ఇబ్బందులు తప్పవని సూపర్వైజర్లను హెచ్చరించారన్నారు. మండలంలో మొత్తం 228 సెంటర్ల నుండి సుమారు రూ.4.56 లక్షల రూపాయలు సూపర్వైజర్ల ద్వారా సిడిపిఓకి అందించడం జరిగిందని తెలిపారు. ఇంతేకాక అంతేకాకుండా గతంలోనూ ఇదే విధంగా 2023 వ సంవత్సరంలో రూ.1.14లక్షలు 2024 వ సంవత్సరం మే నెలలో రూ2.28 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు పేర్కొన్నారు. డబ్బులు ఇవ్వని పక్షంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ఎలా చేస్తారో చూస్తామంటూ బెదిరింపులకు పాల్పడిన సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కోసం 12 5 20 25న అంగన్వాడి టీచర్ వ్యక్తిగత ఖాతాలో రూ.7,165 రూపాయలు జమ అయ్యాయని ఆ డబ్బులు కూడా మీకు సంబంధం లేదు అంటూ ఫోన్ పే చేయించుకున్నారని, మేం ఏమ్ చేసిన, దోచిన చూస్తూ ఉండటమే తప్ప మీరు చేసేది ఏం లేదని, ఇష్టరీతిన వ్యవహరిస్తున్నారని ఇటువంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని వేడుకున్నారు.

# రైతుల ముంగిట్లోకి శాస్త్రవేత్తలు

- పంటలసాగులో మెలకువలు, జాగ్రత్తలపై అవగాహన



**టేకులపల్లి, మే16, ప్రజాజ్యోతి:** వానాకాలం సాగు రైతులను సన్నద్ధం చేసేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు రైతుల ముంగిట్లోకి శాస్త్రవేత్తలు అను కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా జూన్ 13వ తేదీ వరకు ఎంపిక చేసుకున్న గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ప్రభుత్వ పాఠశాలలో, రైతు వేదికలలో రైతులకు అవగాహన కల్పిస్తారు. అందులో భాగంగా శుక్రవారం బేతంపూడి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రైతులకు అవగాహన కలిగించే కార్యక్రమానికి డాక్టర్ ఎస్ నవీన్ కుమార్, డాక్టర్ ఆర్. శ్రీనివాస్ రావు, ఏడిఏ లాల్ చంద్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధిక యూరియా వాడటం వలన చీడపీడలు పెరిగి , పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి. రైతులు తక్కువ యూరియాను వాడి సాగు ఖర్చును తగ్గించుకోవాలి అని వారు తెలిపారు. నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాడానికి అవసరం మేర మాత్రమే రసాయనాలను విని యోగించుకోవాలి అని వారు తెలిపారు. పచ్చిరొట్ట పైర్లు వేసుకొని నేలలో కలయ దున్నుకోవడం వలన భూమిలో కర్బన శాతాన్ని పెంచుకోవచ్చని వారు తెలిపారు. వరిలో ఎక్కువగా నీరు అందించడం కాకుండా ఆరు తడి ద్వారా సాగు చేయడం వలన సాగునీటిని ఆదాచేసే బావి తరాలకు అందించాలి అని వారు తెలిపారు. వాణిజ్యపంటలైన మిరప, ప్రత్తి, మొక్కజొన్న పంటలను పంట మార్పిడి చేసి కంది, పెసర, మినుము పంటలను సాగు చేయడం వల్ల భూసారం పెరుగుతుందని వారు తెలిపారు. రైతులు పామాయిల్, మునగ పండ్లతోటలు పెంచడం వలన రైతులు అధిక లాభాలు పొందవచ్చు అని వారు తెలిపారు. రైతులు తమ పొలంలో నీటి కుంటను ఏర్పాటు చేసుకోవడం వల్ల వర్షపు నీరు ఇంకేటట్టు చేయడం వలన భూగర్భ జలాలను పెంచుకోవడమే కాక దానిలో కొర్రమేను, చేపపిల్లలు పెంచడం వల్ల రైతులకు అదనపు ఆదాయం పొందవచ్చు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ స్రవంతి, ఎంఏవో అన్నపూర్ణ, ఎంఈఓ లు ఎం ప్రవీణ్,పి. రమేష్, జె. శ్రావణి, జె భాగ్యశ్రీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి





- హిందువులకు, ముస్లింసులకు గొడవలు పెట్టించే వాటిని పట్టిం చుకోవద్దు
- గోవధ చేస్తే కఠినమైన చర్యలు తప్పవు - డీఎస్పీ చంద్రబాను

**టేకులపల్లి, మే16, ప్రజాజ్యోతి :** బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంతంగా జరుపుకోవాలని ఇల్లందు డీఎస్పీ ఎన్. చంద్రబాను అన్నారు. శుక్రవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తాటి పాముల సురేష్ ఆధ్వర్యంలో నిర్వ హించిన సమావేశంలో ముస్లిం, హిం దూ మత పెద్దలతో డీఎస్పీ చంద్రబాను కలిసి మాట్లాడారు. బక్రీద్ సంద ర్భంగా గోవధ చేయవద్దని, ప్రభుత్వం గోవధను నిషేధించిందని తెలిపారు. మతాలను గౌరవించుకుంటూ పండుగలను నిర్వహించుకోవాలని, శాంతి యుతంగా ఆనందోత్సాహాలతో జరుపుకొని మత సామరస్యానికి పాటు పడాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో మత ఘర్షణలను ప్రేరేపించే వార్త ఏమైనా వస్తే నమ్మవద్దని కోరారు. ఎవరైనా జంతువుల అక్రమ వధకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశం చింది. పశువుల అక్రమ రవాణా చేస్తే ఊర్లో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు పోలీసులకు 100 నెంబర్ కు డయల్ చేసి సమాచారం ఇవ్వగలరు అని వారు తెలిపారు. చిన్న సంఘటన జరిగినా పోలీసులకు, డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ముస్లిం మత పెద్దల సలహాలు, సూచనలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్సై ఏ. రాజేందర్, బోడు ఎస్సై పి శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, ముస్లిం పెద్దలు అఫ్రోజ్ పాషా, ఖాజా, షకీల్, అహ్మద్ పాషా, షఫీ, రఫీ, నయీం, అనీఫ్, జానీ, బీజేపి నాయకులు మండల అధ్యక్షుడు శంభు నాయక్, బోడ పుణ్య నాయక్, బాలాజీ, సురేష్, నాగేందర్, సురేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపులలో అక్రమాలను అరికట్టాలి

- హైకోర్టు పర్యవేక్షణ చేయాలి
- గిరిజనుల అభివృద్ధికి దోహదపడేలా చర్యలు తీసుకోవాలి




**చర్ల, మే16, ప్రజాజ్యోతి :** చర్ల మండలంలోని ఇసుకర్యాంపులలో అక్రమ వ్యాపారం జోరుగా జరుగుతుందని, నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను నేలమట్టానికి తవ్వుతూ సరిహద్దులు మీరి ఇష్టానుసారంగా తోడుకుంటున్నారని సిపిఎం పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. చర్ల మండల కేంద్రంలోని బివిస్ రామయ్య భవన్లో జరిగిన సిపిఎం పార్టీ సమావేశంలో జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, చర్ల మండల ఇన్చార్జి కొలగాని బ్రహ్మాచారి మాట్లాడుతూ చర్ల మండలంలో ఇసుక అక్రమ రవాణాకు హద్దు లేకుండా పోయిందని ఇసుక ర్యాంపులలో అనుమతులకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి పొందిన క్వాంటిటీ కంటే అధికంగా, నది గోదావరిలో భూగర్భానికి తలిగేలా నేలమట్టానికి తవ్వుతూన్నారని, ఇలా ఇష్టానుసారంగా ఇసుక తోడేయడం వలన భూగర్భ జలాలు ఇంకిపోయి పర్యావరణం దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కరకట్టపై డంపింగ్ చేస్తున్నారని అన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం గిరిజన సొసైటీల పేరుతో ప్రభుత్వాలు ర్యాంపులకు అనుమతి ఇస్తే ర్యాంపులలో దీనికి భిన్నంగా జరుగుతుందని, గిరిజన గ్రామాల అభివృద్ధి దేవుడెరుగు గాని బినామీ కాంట్రాక్టర్లు కోట్లకు పడగలెత్తుతున్నారని అన్నారు. అధికారులు కాంట్రాక్టర్ల తోపాటు జిల్లా కలెక్టర్ కు కూడా పొత్తులు ఉండడం వలనే ఇసుక ర్యాంపులులో అక్రమ తవ్వకాలకు, అక్రమ రవాణాకు అదుపు లేకుండా పోతుందని చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇసుక ర్యాంపుల నిర్వహణకు మేము వ్యతిరేకం కాదని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక ర్యాంపులలో జరిగే అక్రమాలను మాత్రమే ఖండిస్తున్నామని అన్నారు. ఇసుక ర్యాంపులలో ప్రభుత్వ అధికారులు కూడా కుమ్మక్కై ఉన్నారని, హైకోర్టు చొరవ తీసుకొని ఇసుక ర్యాంపులలో పర్యావేక్షణ చేసి అక్రమాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైకోర్టు చొరవ తీసుకుని ఇసుక ర్యాంపులు గిరిజనులు, గ్రామ పంచాయతీల అభివృద్ధికి దోహదపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల నాయకులు బందెల చంటి, పామరు బాలాజీ, పొడుపుగంటి సమ్మక్క, వరదల వరలక్ష్మి, తాటి నాగమణి పాల్గొన్నారు.

## అన్నదానానికి రూ.2 లక్షల వితరణ



**భద్రాచలం కల్చరల్ , మే 16, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో అన్నదానం నిమిత్తం గుంటూరుకు చెందిన సీహెచ్ సరస్వతి రూ.2లక్షలు శుక్రవారం విరాళంగా అందజేశారు. ఈ నగదును ఆలయ అధికారులకు అందజేశారు. తొలుత ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు భక్తురాలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ గోకుల రామంలో షెడ్ల నిర్మాణానికి భూమిపూజ



**భద్రాచలం, మే 16, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానానికి చెందిన ఏపీలోని ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో ఉన్న శ్రీగోకుల రామంలో షెడ్ల నిర్మాణానికి ఆలయ ఈవో రమాదేవి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. గోకులరామంలో గోవుల కోసం రెండు షెడ్లను నిర్మిస్తున్నారు. ఇందుకు అవసరమైన ఆర్థికసహాయాన్ని ప్రవాస భారతీయులు సూదిరెడ్డి రామకృష్ణారెడ్డి శాంత, సత్యనారాయణరెడ్డి విజయ దంపతులు విరాళంగా ఒక్కో షెడ్డుకు రూ.20లక్షలు అందజేయడంతో పనులను ఈవో భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చకులు విశ్వక్సేన పూజ, పుణ్యహావచనం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇప్పటికే గోవులకు రెండు షెడ్లు ఉండగా మరో రెండు షెడ్ల నిర్మాణాన్ని దేవస్థానం అధికారులు చేపడుతున్నారు.

## ఆపరేషన్ కగార్ నిలిపివేయాలనే ప్రజా ఆకాంక్ష ను ప్రభుత్వం గౌరవించాలి

- పార్టీలు, ప్రజాసంఘాల నిరసన కార్యక్రమం





**పాల్వంచ(రూరల్), మే 16, ప్రజాజ్యోతి :** మధ్య భారతంలోని ఛత్తీస్ గడ్ తదీతర రాష్ట్రాలలో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై సాగిస్తున్న మారణహోమం ఆపాలని, మావోయిస్టులతో తక్షణమే శాంతి చర్చలు నిర్వహించాలని అఖిలపక్ష నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పాల్వంచలోని అంబేద్కర్ కూడలిలో శుక్రవారం సాయంత్రం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజెఎస్ జిల్లా కన్వినర్ దేవాదానం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సీతారామయ్య, బహుజన ఐక్య వేదిక జిల్లా నాయకులు శనగ రామచందర్, సీపీఐ నాయకులు నిమ్మల రాంబాబు, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు మంజూరు, పౌర హక్కుల సంఘం(సి ల్ సి)జిల్లా అధ్యక్షులు ఉపేంద్రరావు, జన చైతన్య వేదిక నాయకులు సాగర్, సీపీఐ నాయకులు అల్సర్, రామాచారి,తెలంగాణ ఉద్యమకారులు సంఘం నాయకులు శ్రీపాద సత్య నారాయణ,ఐ ఎఫ్ టీ యూ నాయకులు శ్రీను, అఫ్జల్, బి రాంబాబు నరసింహారావు రవి రమేష, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము



**పాల్వంచ(రూరల్ ), మే 16,ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ మండలం,కేశవాపురం – జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు అమ్మవారికి పంచామృతములతో వైభవము గా అభిషేకము నిర్వహించబడినది. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు,పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించినారు.

## ఏడిస్ ఈజిప్టై దోమ కాటు పెను ప్రమాదం




**ఇల్లందు, మే 16, ప్రజాజ్యోతి :** ఏడిస్ ఈజిప్టై దోమ చిన్నదే కానీ దాని కాటు పెను ప్రమాదమని వైద్యాధికారి డాక్టర్ మురళి కృష్ణ పేర్కొన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నిల్వ ఉన్న మంచినీటిలో వృద్ధి చెంది పెరిగే ఈ ఏడిస్ దోమ డెంగ్యూ వైరస్ ఉన్న వ్యక్తులను కుట్టి ఆరోగ్యవంతులను కుట్టడం ద్వారా ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి త్వరగా వ్యాపిస్తుందని తెలిపారు. తలనొప్పి, అధిక జ్వరం, కండరాలు కీళ్ల నొప్పులు, కంటి వెనకాల నొప్పి, వాంతులు వికారం, నీరసం చర్మంపై దద్దుర్లు లాంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. పై లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ నిర్ధారణ కొరకు చేసే ఎలిసా పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ వ్యాధి నిర్ధారణ జరిగితే వెంటనే ఆలస్యం చేయకుండా చికిత్స తీసుకోవాలని, వ్యాధి తీవ్రత అధికం అయితే శరీరంలో ప్లేట్ లెట్ల సంఖ్య పడిపోయి అంతర్గత రక్తస్రావం జరిగి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడవచ్చని పేర్కొన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా వ్యాధి వచ్చిన తర్వాత బాధపడే కంటే వ్యాధి రాకుండా ఉండడానికి అన్ని రకాల నివారణ చర్యలు ప్రజలు స్వచ్ఛందంగా తీసుకోవాలని కోరారు. దోమ పెరగడానికి అవకాశం ఉన్న ఇంటి లోపల, ఇంటి చుట్టూ ఉన్న నీటి నిల్వలు నిరంతరం తొలగించాలని, ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో ఉన్న మురికి కాల్వల్లో చెత్తా, చెదారం వేయడం ద్వారా నీటి నిల్వలు పెరిగి వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఈ వ్యాధిపై ఇంటిలో ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. పెరిగిన దోమలు కుట్టకుండా ఉండడానికి దోమ తెరలు వాడడం దోమ రసాయనాలను వాడడం కిటికీలకు తలుపులకు దోమ జాలీలను అమర్చుకోవడం, నిండుగా బట్టలు ధరించడం చేయాలని, అలాగే వైద్య సిబ్బందికి సహకరించి వారు ఇచ్చే సూచనలు, సలహాలు పాటించి వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, హెల్త్ ఎడికేటర్ పరింగిని, ఎస్టిఎస్ శంకర్, ఎల్టి రాజేష్, ఏఎన్ యం, ఆశా, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వసుధ చేయూత



**భద్రాచలం టౌన్, మే 16, ప్రజాజ్యోతి:** అనారోగ్యంతో బాధపడుతున్న భద్రాచలం పట్టణానికి చెందిన ఇరువురు మహిళలకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూతను అందించింది. అలవాల విజయ, ఎస్. మమత లకు వసుధ ఫౌండేషన్ రూ. పదివేల చొప్పున ఆర్థిక సహాయాన్ని భద్రాద్రి దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఇరువురు తమకు ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ను ఆశ్రయించగా సానుకూలంగా స్పందించిన వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు కు సూచించారు. ఈ క్రమంలో విజయ, మమతలకు దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేదలకు విద్యా, వైద్య అవసరాల కోసం వసుధ ఫౌండేషన్ అందిస్తున్న చేయూత ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో సైతం వసుధ సేవలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి






**చర్ల, మే16, ప్రజాజ్యోతి :** ప్రజలందరూ డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా చర్ల పిహెచ్సి, సత్యనారాయణపురం పిహెచ్సిలలో వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి టైగర్ దోమ కాటు వలన వస్తుందని ఈ దోమ ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి మంచినీటి నిలువలలో, నిలువ నీటి పాత్రలలో వృద్ధి చెందుతుందని తెలిపారు. వారానికి రెండుసార్లు ప్రతి మూడు రోజులకు ఒకసారి ఇంట్లో ఉన్న నీటి నిలువలను పూర్తిగా తొలగించి తిరిగి నీరు నింపుకోవడం ద్వారా దోమల వృద్ధుని కట్టడి చేయవచ్చు అని తెలిపారు. దోమ తెరలు వాడడం ద్వారా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్ల పిహెచ్సిలో డాక్టర్ శ్రీధర్, డాక్టర్ హారిక, సత్యనారాయణపురం పిహెచ్సిలో డాక్టర్ దివ్య నయన, డాక్టర్ నగేష్ , వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడిస్ ఈజిప్టె దోమ చిన్నదే కానీ, దాని కాటు పెను ప్రమాదం




- **వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్**

**టేకులపల్లి, మే16, ప్రజాజ్యోతి :** ఏడిస్ ఈజిప్టె దోమ చిన్నదే కానీ దాని కాటు పెను ప్రమాదం సులానగర్ ప్రాథమిక ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది తో శుక్రవారం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నిల్వ ఉన్న మంచినీటిలో వృద్ధి చెంది పెరిగే ఏడిస్ దోమ డెంగ్యూ వైరస్ ఉన్న వ్యక్తులను కుట్టి ఆరోగ్యవంతులను కుట్టడం ద్వారా ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి త్వరగా వ్యాపిస్తుందని వారు అన్నారు. ఈ వ్యాధి లక్షణాలు తీవ్రమైన తలనొప్పి, అధిక జ్వరం, కండరాలు కీళ్ల నొప్పులు, కంటి వెనకాల నొప్పి, వాంతులు వికారం, నీరసం చర్మంపై దద్దుర్లు లాంటి లక్షణాలు కనిపిస్తాయని అని వారు తెలిపారు. ఎవరికైనా పైన తెలిపినటువంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలిసా పరీక్ష చేయించుకోవాలని డెంగ్యూ నిర్ధారణ జరిగితే వెంటనే ఆలస్యం చేయకుండా చికిత్స తీసుకోవాలని వారు తెలిపారు. ఈ వ్యాధి తీవ్రత అధికం అయితే శరీరంలో ప్లేట్ లెట్ల సంఖ్య పడిపోయి అంతర్గత రక్తస్రావం జరిగి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడవచ్చు అని వారు తెలిపారు.అన్నిటికంటే ముఖ్యంగా వ్యాధి వచ్చిన తర్వాత బాధపడే కంటే వ్యాధి రాకుండా ఉండడానికి అన్ని రకాల నివారణ చర్యలు ప్రజలు స్వచ్ఛందంగా తీసుకోవాలని వారు కోరారు. దోమ పెరగడానికి అవకాశం ఉన్న ఇంటి లోపల, ఇంటి చుట్టూ ఉన్న నీటి నిల్వలు నిరంతరం తొలగించాలని ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని వారు తెలిపారు. అలాగే గ్రామాలలో ఉన్న మురికి కాల్వల్లో చెత్తాచెదారం వేయడం ద్వారా నీటి నిల్వలు పెరిగి వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ వ్యాధిపై ఇంటిలో ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని వారు తెలిపారు. పెరిగిన దోమలు కుట్టకుండా ఉండడానికి దోమ తెరలు వాడడం దోమ రసాయనాలను వాడడం కిటికీలకు తలుపులకు దోమ జాలీలను అమర్చుకోవడం నిండుగా బట్టలు ధరించాలని తెలిపారు. అలాగే వైద్య సిబ్బందికి సహకరించి వారు ఇచ్చే సూచనలు సలహాలు పాటించి వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కంచర్ల వెంకటేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి , ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ , పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగు బండి వెంకటేశ్వర్లు, కౌసల్య సింగ్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి, అమూల్య , హారిక, ఇంద్రజ నాగలక్ష్మి, ఫార్మసీ ఆఫీసర్ శశికళ , కిరణ్ కుమారి, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, గంటా శ్రీనివాస్ అరుణకుమారి, ధనసరి రాంబాబు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలి

- **పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా డెంగ్యూను నిరోధించవచ్చు... డా. రాందాస్**
- **జాతీయ దినోత్సవ సందర్భంగా అవగాహన ర్యాలీ**

**అశ్వారావుపేట,మే16, ప్రజాజ్యోతి:** మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవడం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డెంగ్యు వ్యాధికారిక దోమలను నిరోధిస్తూ,ప్రజలు వ్యాధి బారిన పడకుండా ఉండొచ్చని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాందాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పరిధిలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రాందాస్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే డెంగ్యూ నివారణ సాధ్యమవుతుందని ప్రతి శుక్ర, మంగళవారం డ్రైడే కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. డెంగ్యూ వ్యాధిపై సరైన అవగాహన లేకపోతే కొన్ని సందర్భాల్లో ప్రాణాంతకం అవుతుందని అవగాహనతో మాత్రమే వ్యాధిని నియంత్రించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ మోహన్, సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు, హెల్త్ ఎడ్యుకేటర్ బేబీ, హెచ్ ఈ దుర్గమ్మ, ఎంటిఎస్ విజయ రెడ్డి, పలువురు మేల్ , ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్ లు, ఏమ్ఎల్ హెచ్ పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

